విద్యార్థుల భద్రతే ప్రాధాన్యత

ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీ లేకుండా చూడాలి

ట్రాఫిక్‌పై జాయింట్ సీపీ జోయెల్ డేవిస్

సిటీబ్యూరో, జూన్ 11(నమస్తే తెలంగాణ): స్కూల్ విద్యార్థుల సేఫ్టీ, సెక్యూరిటీ అనేది ప్రధానమైనదని, పాఠశాలలు ప్రారంభం అవుతుండటంతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు పాఠశాలల యాజమాన్యాలు కూడా సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ సూచించారు. మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్, రోడ్డు ట్రాన్స్‌పోర్టు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్‌తో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ మాట్లాడుతూ.. విద్యార్థుల సేఫ్టీతో పాటు ఐటీ సెక్టార్‌లో ట్రాఫిక్ రద్దీ లేకుండా చూసేందుకు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ఇందులో స్కూల్ బస్సులను తరచూ తనిఖీలు, స్కూల్ బస్సులలో జీపీఎస్ ట్రాకింగ్‌తో పాటు అగ్ని ప్రమాద నివారణకు, ఫస్ట్ ఎయిడ్, సీటు బెల్టులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా ఉండాలనే అంశంలోనూ విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు సురక్షితంగా బస్సులు ఎక్కడం, దిగడం అలవాటు చేసుకోనే విధంగా స్కూల్ యాజమాన్యాలు తరచూ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతుండాలని సూచించారు. బస్సు డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల ముందు ట్రాఫిక్ రద్దీ లేకుండా చూసుకోవాలని, స్కూల్ ఆవరణలోనే వాహనాలు పార్కింగ్ చేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ రద్దీ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిష్ణాతులైన డ్రైవర్లను నియమించుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిని నియమించుకోవద్దన్నారు. ట్రాఫిక్‌కు సంబంధించిన అంశాలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని స్కూల్ యాజమాన్యాలకు జాయింట్ సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

సినీ కో డైరెక్టర్ శివ ఆత్మహత్య

మూడు రోజుల తర్వాత వెలుగు చూసిన ఘటన

ఎర్రగడ్డ, జూన్ 11: సినిమా కో డైరెక్టర్‌గా పని చేస్తున్న ఎస్.శివ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ రాజ్‌నగర్‌లోని అద్దె ఇంట్లో సినీ కో డైరెక్టర్ శివ(65) ఉంటున్నాడు. మంగళవారం మధ్యాహ్నం ఆయన ఉంటున్న గది నుంచి దుర్వాసన రావడం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు రాజ్‌నగర్‌కు చేరుకుని శివ ఉంటున్న గది తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా.. శివ మృతదేహం ఫ్యాన్‌కు వేలాడుతున్నది. మూడు రోజుల కిందట శివ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు.

అనారోగ్యం.. ఒంటరితనాన్ని భరించలేకనే..

శివకు భార్యా, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుమార్తెల వివాహం అనంతరం కృష్ణానగర్‌లో ఉండే ఈ భార్యాభర్తల మధ్య గొడవలు మొదలైనట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. భార్యతో గొడవ కారణంగా ఆమెతో ఉండటం ఇష్టం లేక శివ ఒక్కడే బోరబండ రాజ్‌నగర్‌లో అద్దె ఇంట్లో ఉంటున్నాడని పోలీసులు గుర్తించారు. ఓ వైపు అనారోగ్యం.. మరోవైపు ఒంటరితనం.. దీంతో మనస్తాపానికి గురైన శివ ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చన్నారు.

SRI SAI VIGNAN BHARATI
31 YEARS
JR. & DEGREE COLLEGE FOR WOMEN
Padmarao Nagar - Secunderabad. Ph:040-42621395/ 42620754
B.Com. E/M DEGREE: (Regular- 12,000/- , Computers/ Applications -15,000/-
B.Sc. (M.S.Cs.) - 15,000/-
Inter MPC, BiPC, MEC, CEC
ADMISSIONS ARE OPEN
The End of Education is Character - Baba

ఈ శివయ్య మామూలోడు కాదు..

డబ్బు ఎలా సంపాదించాలంటూ ప్రసంగాలు..
నమ్మి వచ్చిన వారిని నట్టేట ముంచిన శివయ్య అండ్ గ్యాంగ్
జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధిమారని వైనం
యూట్యూబ్‌లో ఇలాంటి వ్యక్తులు ఇచ్చే ప్రసంగాలతో మోసపోవద్దు
సీసీఎస్ డీసీపీ శ్వేత

సిటీబ్యూరో, జూన్ 11(నమస్తే తెలంగాణ): రియల్ ఎస్టేట్‌లో డబ్బు ఎలా సంపాదించాలి.. ఆరోగ్యంగా ఉండాలంటే ఏమి చేయాలనే విషయాలపై యూట్యూబ్ ఛానల్‌లో అదరగొట్టే స్పీచ్‌లు ఇచ్చారు.. అతడు చెప్పేదంతా నిజమని పలువురు నమ్మారు. అతడు చెప్పిన చోట పెట్టుబడులు పెట్టి కోట్ల రూపాయలు మోసపోయారు. అతడితో పాటు అతడికి సహకరిస్తున్న న్యాయవాది, అతడి భార్య, కొడుకుపై ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. సీసీఎస్‌లో ఈ ముఠాపై రెండు కేసులు నమోదు కావడంతో నలుగురిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత కూడా తిరిగి అదే విధంగా అమాయకులకు శఠగోపం పెట్టే పనులు చేస్తుండటంతో అప్రమత్తంగా ఉండాలని సీసీఎస్ డీసీపీ శ్వేత ప్రజలకు సూచించారు. వివరాలిలా ఉన్నాయి. మొల్ల శివయ్య అలియాస్ శివకుమార్ రియల్ ఎస్టేట్, హెల్త్‌కు సంబంధించిన అంశాలపై మిమాంస, రీబూట్ పేర్లతో యూట్యూబ్ ఛానల్స్ నడిపించాడు. ఈ ఛానల్స్‌తో పాటు ఇండోర్, ఔట్‌డోర్‌లో శిక్షణ, అవగాహన తరగతులు నిర్వహించాడు. ఇందుకు భార్య స్వర్ణలత, కొడుకు జస్వంత్ అతడికి సహకరిస్తూ.. బాధితుల నుంచి ఫీజులు వసూలు చేయడం, శివయ్య చేసే మోసాల్లో తమ వంతు పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే అతడు నమ్మిన వారితో పెట్టుబడులు పెట్టించి మోసం చేశాడు. బ్యాంకుల టెండర్లలో పాల్గొని, పెట్టుబడులు పెట్టి.. తీసుకున్న వస్తువులను ఎక్కువ ధరకు విక్రయించి మంచి లాభాలు పొందవచ్చని నమ్మించాడు. ఈ మాటలు నమ్మిన దాదాపు 30 మంది రూ.10.86 కోట్లు పెట్టుబడిగా అతడి వద్ద పెట్టారు. మిమాంస, రియాల్టీ ఔర ప్రైవేట్ లిమిటెడ్, జ్యోషికా ఇన్వెస్టర్ క్లబ్ పేర్లతో ఉన్న శివయ్య కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారు. శివయ్యకు జి.శ్రీనివాస్ అనే న్యాయవాది సహకరించాడు. ఈ ముఠాపై వచ్చిన ఫిర్యాదులతో ఎల్బీనగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ, సీసీఎస్‌లో కేసులు నమోదయ్యాయి. సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించడంతో శివయ్య 88 రోజులు చంచల్‌గూడ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చాడు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత కూడా తిరిగి అదే యూట్యూబ్ ఛానల్స్‌తో అమాయకులను మోసం చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో అతడితో పాటు అతడి కుటుంబ సభ్యులతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచిస్తూ డీసీపీ ఒక ప్రకటన విడుదల చేశారు.

కర్ణాటక నుంచి నకిలీ నోట్లు

శంషాబాద్ రూరల్, జూన్ 11: కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న రూ.18 లక్షల నకిలీ నోట్లను మంగళవారం స్వాధీనం చేసుకున్న శంషాబాద్ రూరల్ పోలీసులు, ఓ వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి నకిలీ నోట్లను తరలిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు హైదరాబాద్– బెంగళూరు జాతీయ రహదారిలో తొండుపల్లి వద్ద ఎస్ఐ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై తలకు హెల్మెట్ లేకుండా వస్తున్న ఓ వ్యక్తి.. పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా.. అందులో నకిలీ రూ.500 నోట్లు.. 18 లక్షలు ఉన్నట్టు గుర్తించారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి, పూర్తి వివరాలు సేకరించారు. నిందితుడు కర్ణాటకకు చెందిన మురుగేశ్ అని తేలింది. స్వగ్రామంలో కంప్యూటర్, జిరాక్స్ సెంటర్ నిర్వహిస్తున్న నిందితుడు అక్కడే నకిలీ నోట్లు కూడా ముద్రిస్తున్నాడని, ప్రింట్ చేసిన నోట్లను నంబర్ ప్లేట్‌లేని వాహనంపై తిరుగుతూ వేర్వేరు ప్రాంతాలకు తరలిస్తున్నాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. అతడికి అతడి సోదరుడు రవిచంద్ర, సోదరుడి కుమారుడు యోగేశ్ సహకరిస్తున్నారని, ఈ నోట్లను హైదరాబాద్‌కు తరలిస్తున్నట్టు వెల్లడించాడు. దీంతో నిందితుడి నుంచి రూ.18 లక్షల నకిలీ నోట్లతో పాటు రూ.6,500 అసలు నోట్లు, ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

చెత్త కుప్పలో ఆడ శిశువు మృతదేహం

పెద్దఅంబర్‌పేట, జూన్ 11: కండ్లు తెరిచి లోకాన్ని చూడనే లేదు.. కెవ్వుమంటూ అమ్మ ఒడిలో ఏడ్చిందో లేదో కూడా ఎవరికీ తెలియదు.. నవ మాసాలు మోసిన తల్లి కూడా మనసారా బిడ్డకు పాలు పట్టిందనేదీ ఎవరూ ఎరుగరు.. కానీ, అప్పుడే ఓ చెత్త కుప్పలో శవమై కనిపించింది ఆడ బిడ్డ.? అయ్యో.! ఏ కన్న తల్లి బిడ్డో అంటూ కొందరు, ఆ తల్లికి కనికరమే లేదా? అని ఇంకొందరు నిట్టూరుస్తూ ఆవేదన వ్యక్తం చేసేలా చేసింది. ఓ ఆడ శిశువు మృతదేహం చెత్త కుప్పలో కనిపించిన ఈ ఘటన మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం సమీపంలోని ఆదివాసీ కాలనీలో మంగళవారం చోటు చేసుకున్నది. కాలనీలో చివరన ఖాళీగా ఉన్న ఓ ప్లాట్‌లో పెరిగిన ముళ్ల పొదలు, చెత్త చెదారాల మధ్య ఓ ఆడ శిశువు మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. చుట్టూ ఇండ్లు ఉన్నా, జనం తిరుగుతూనే ఉన్నా.. అక్కడ ఆడ బిడ్డ మృతదేహాన్ని ఎవరు వేశారనేది ఎవరూ గుర్తించలేదు. కొద్దిగా దుర్వాసన వస్తుండటంతో చుట్టు పక్కల వారి చూపు ఆ ఖాళీ ప్లాట్‌పైకి వెళ్లింది. స్థానికులు అందులో శిశువు మృతదేహం ఉన్నట్టు గుర్తించారు. వెంటనే కాలనీ ప్రెసిడెంట్ రమావత్ మట్టయ్య ఫిర్యాదుతో నాగోల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. నెలలు నిండని ఆడ శిశువును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పడేసినట్టు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆడ బిడ్డ అని తెలిశాకే శిశువును వదిలేశారా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లేదా మరేదైనా కారణం ఉన్నదా.. శిశువు తల పగిలి ఉన్నది. శిశువును విసిరేసినప్పుడు అలా జరిగిందా..! అనే అంశం కూడా దర్యాప్తులో తేలనున్నది.

చర్చల ద్వారా వివాదాల పరిష్కారానికి కృషి

నల్సార్ వీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు

శామీర్‌పేట, జూన్ 11 : చర్చల ద్వారా వివాదాల పరిష్కారానికి నల్సార్, క్షేత్ర ఫౌండేషన్‌తో కలిసి కృషి చేస్తుందని నల్సార్ వీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు అన్నారు. మంగళవారం శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం వేదికగా క్షేత్ర ఫౌండేషన్ ఫర్ డైలాగ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామరస్య పరిస్థితుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి ఐదేండ్ల పాటు క్షేత్ర ఫౌండేషన్‌తో కలిసి పని చేస్తామన్నారు. క్షేత్ర సంస్థ సీఈవో డాక్టర్ కృష్ణ ఉదయశంకర్ మాట్లాడుతూ.. సంఘర్షణలను సహకారంగా మార్చడానికి, శాశ్వతమైన సానుకూల మార్పును తీసుకురావడానికి సంభాషణ సంవాదం అవసరమన్నారు. ఇందుకోసం నల్సార్‌తో కలిసి పని చేస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో గతేడాది తెలంగాణలో రెండు పైలెట్ వర్క్‌షాప్‌లు నిర్వహించామని, పారా లీగల్, వలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఈ నైపుణ్యాలను అలవర్చుకోవడానికి ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిలాంత్రోపీస్ అసోసియేట్ డైరెక్టర్లు రోహిణి నీలేకని, నటాషా జోషి తదితరులు పాల్గొన్నారు.

రాజాసింగ్‌ను బెదిరించిన వ్యక్తి అరెస్టు

సిటీబ్యూరో, జూన్ 11(నమస్తే తెలంగాణ) : గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ఫోన్‌లో బెదిరించిన కేసులో చాంద్రాయణ గుట్టకు చెందిన వ్యక్తిని ఎల్‌ఓసీపై సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎమ్మెల్యే రాజాసింగ్‌కు విదేశీ నంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీనిపై గతేడాది సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు, ఆ నంబర్లు విదేశాల నుంచి వచ్చినట్టు గుర్తించారు. హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులు విదేశాల్లో ఉంటూ ఇలాంటి బెదిరింపు కాల్స్ చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు.. చాంద్రాయణగుట్టకు చెందిన మహ్మద్ వాసీంపై ఎల్‌ఓసీ(లుక్ అవుట్ సర్క్యులర్) జారీ చేశారు. దుబాయిల్‌లో ఉంటున్న వాసీం గత పదేండ్లుగా డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల శంషాబాద్‌లోని ఎయిర్‌పోర్టులో విమానం దిగడంతోనే ఇమ్మిగ్రేషన్ అధికారులు అతడిపై ఎల్‌ఓసీ ఉందని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సైబర్‌క్రైమ్ పోలీసులకు సమాచారమివ్వడంతో నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

మోసపోయిన రైతులను ఆదుకోవాలి: ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్, జూన్ 11: పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు భూ నిర్వాసిత రైతులకు అధిక వడ్డీ ఆశ చూపి రూ.150 కోట్ల మేర మోసం చేసిన సాయిరాం ఫైనాన్స్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫైనాన్స్ సంస్థ చేతిలో మోసపోయిన నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన 20 గ్రామాల రైతులను ఆదుకోవాలని కోరారు. మంగళవారం ఆయన బాధిత రైతులతో కలిసి విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ప్రసంగిస్తూ.. ఎటువంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ సంస్థను స్థాపించారన్నారు. అధిక వడ్డీ ఇస్తామంటూ భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బును తీసుకొని నిలువునా మోసం చేసిన సంస్థ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులు పోలీసులను కలిసి ఫిర్యాదు చేసినా.. ఫైనాన్స్ సంస్థ ఒత్తిడికి తలొగ్గి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 2,500 మంది పేదలు భూములు కోల్పోయి ప్రభుత్వం పరిహారం రూపంలో ఇచ్చిన డబ్బును సాయిరాం ఫైనాన్స్ సంస్థలో పెట్టి మోసపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాయిరాం ఫైనాన్స్ సంస్థ స్థానికంగా ఉండే రాజకీయ నాయకుల అండదండలతోనే రైతులను మోసం చేయడానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. పోలీసుల తీరు అన్యాయంగా ఉందని, బాధితులు పూర్తి సమాచారం ఇచ్చినా నిందితులపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి, పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా.. త్వరలో డిప్యూటీ సీఎం, డీజీపీని కలిసి బాధితుల పక్షాన ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, నందకుమార్, అనంతయ్య, నీల వెంకటేశ్, రాజ్‌కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ కృష్ణయ్య

హత్య కేసులో నిందితుల అరెస్టు

బడంగ్‌పేట, జూన్ 11: టీకేఆర్ కమాన్ సమీపంలోని అయ్యప్ప దేవాలయం దగ్గర రౌడీషీటర్ సల్మాన్‌ను అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఏసీపీ కృష్ణయ్య తెలిపారు. మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్, నాయుడు, ఎస్ఐ సుధాకర్ వివరాలను వెల్లడించారు. నందనవనంలో నివాసముండే సల్మాన్‌ను ఈ నెల 8వ తేదీన బైరామల్‌గూడకు చెందిన సురేందర్ అలియాస్ సూరి(29), మల్లాపూర్‌కు చెందిన స్వర్ణలత, పోచమ్మబాగ్‌కు చెందిన అరుణ్ కుమార్ (24), కొత్తపేటకు చెందిన లక్ష్మణ్ (25), తలకొండపల్లికి చెందిన కేతావత్ అరుణ(21) పథకం ప్రకారం హత్య చేశారు. ఈ నెల 8వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో స్వర్ణలత సల్మాన్‌కు ఫోన్ చేసి, అయ్యప్ప దేవాలయం వద్దకు రావాలని సూచించడంతో అతడు వచ్చాడని, పథకం ప్రకారం నిందితులు కత్తులతో పొడిచి హత్య చేశారంటూ ఏసీపీ తెలిపారు. సురేందర్‌పై వివిధ పోలీస్ స్టేషన్లలో 39 కేసులు ఉన్నాయన్నారు. రెండు సార్లు పీడీ యాక్ట్ కింద జైలుకు కూడా వెళ్లి వచ్చాడని చెప్పారు. సురేందర్ అలియాస్ సూరి సల్మాన్ చెల్లెలుతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, జైలుకు పోయి వచ్చిన తర్వాత మతం మార్చుకొని సల్మాన్ చెల్లెల్ని పెండ్లి చేసుకొని, కొంత కాలానికి హత్య చేశాడన్నారు. సల్మాన్‌కు వరుసకు సోదరైన స్వర్ణలత కూడా సురేందర్ లోబర్చుకున్నాడని, పగ పెంచుకున్న సల్మాన్ చంపుతాడన్న భయంతో పథకం ప్రకారం ఐదుగురు కలిసి హత్య చేశారన్నారు. నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు ఏసీపీ తెలిపారు.

అదృశ్యమైన మహిళ.. మూసీలో..

కాచిగూడ, జూన్ 11: అదృశ్యమైన ఓ మహిళ.. మూసీ నాలాలో శవమై కనిపించింది. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్సై పి.రవికుమార్ కథనం ప్రకారం.. తిలక్‌నగర్‌లోని ప్రశాంత్‌నగర్ నివాసి మల్లేశ్ భార్య కె.సుజాత(47) ఈనెల 7వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కుటుంబ సభ్యులు సుజాత ఆచూకీ కోసం పలు ప్రాంతాల్లో వెతికినా లభించలేదు. మంగళవారం రత్నానగర్ మూసీ నాలాలో ముఖం ఉబ్బి పైకి తేలింది. స్థానికులు సుజాత శవంగా గుర్తించారు. మృతురాలి చెయ్యి, శరీరంపై చిన్నచిన్న గాయాలున్నట్టు పోలీసులు తెలిపారు. కాచిగూడ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఠాణా నుంచి నిందితుడి పరార్

వెంగళరావునగర్, జూన్ 11: పీకల దాకా మద్యం తాగిన ఓ యువకుడు మత్తులో పోలీసులతో గొడవకు దిగాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఠాణాలో పోలీసులకు మస్కా కొట్టి పోలీస్‌స్టేషన్ గేటు దూకి పరారయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. యూసుఫ్‌గూడ జానకమ్మ తోట వద్ద సోమవారం రాత్రి రోడ్డుపై మద్యం తాగుతున్న రహ్మత్‌నగర్‌కు చెందిన దుర్గాప్రసాద్(22)ను మధురానగర్ పోలీసులు మందలించారు. పోలీసు వాహనంలోకి ఎక్కించేందుకు ప్రయత్నించగా.. పోలీసులతో గొడవకు దిగాడు. చివరకు అతడిని మధురానగర్ ఠాణాకు తరలించారు. మంగళవారం ఉదయం పోలీసులకు మస్కా కొట్టిన యువకుడు.. మధురానగర్ పోలీస్‌స్టేషన్ గేటు దూకి పరారయ్యాడు. ఠాణాకు అతడి కుటుంబీకులను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలని పోలీసులు భావించగా.. అతడు పారిపోవడంతో పోలీసులు అవాక్కయ్యారు.

ప్రయాణికుడిపై ఆర్టీసీ డ్రైవర్ దాడి

డ్రైవర్ దాడిలో గాయపడ్డ ప్రయాణికుడు రాజలింగం

మేడ్చల్, జూన్ 11: ప్రయాణికుడిపై ఆర్టీసీ డ్రైవర్ దాడి చేశాడు. ఈ ఘటన మేడ్చల్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రయాణికుడు రాజలింగం రామాయంపేట వెళ్లడానికి ఆర్టీసీ బస్సు కోసం మేడ్చల్ డిపో ఎదుట ఎదురు చూస్తున్నాడు. మేడ్చల్ డిపోకు చెందిన బస్సు రామాయంపేటకు వెళ్తుండటంతో ప్రయాణికుడు బస్సు ఆపాలని చెయ్యి ఎత్తాడు. డ్రైవర్ బస్ ఆపకుండా ముందుకు వెళ్లడంతో అతడు ఆగ్రహంతో దూషించాడు. దీంతో బస్సు డ్రైవర్ బస్సు పక్కకు ఆపి.. రాజలింగంపై దాడి చేశాడు. కర్రతో తలపై బాదడంతో రక్తం వచ్చింది. గాయపడిన ప్రయాణికుడు బస్సు డ్రైవర్ తీరుపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-327846

WATER PROOFING

★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.
NT-333876

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-334110

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083.
NT-327838

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-334207

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328144

GOLD RELEASE

★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779.
NT-327656

ABROAD EDUCATION

★SAT / GRE/ IELTS Coaching at Student's home by 30+ yrs. Exp. Trainer, capable of Teaching both English and Maths. Excellent Scores! WhatsApp: 7337553535.
NT-333702

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377.
NT-339515

PLOT FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677.
NT-327662

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961.
NT-333873

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-327828

HOUSE FOR SALE

★వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733.
NT-333878

రెసిడెన్షియల్ ప్లాట్లు

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255.
NT-320394

WANTED

★Wanted Tele Callers, Marketing Executives @ Uppal, Near Big Bazar, Good Salary. Cont: 9848769048.
NT-333704

★RTC X రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో హౌస్‌కీపింగ్‌కు ఊడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పు, భార్యాభర్తలైనా కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9949338350.
NT-2387

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము.
NT-339516

★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996.
NT-334139

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602.
NT-327629

TEACHERS REQUIRED

★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284.
NT-334223

CHANGE OF NAME

★I, MUTHINAPAL SHRIDHAR, S/o. Chinnapeddi, R/o. 2-20-2/42/1, Ganesh Nagar, Uppal, Medchal, Telangana State-500 076, have Changed My Name to MUTYANAPALLI SRIDHAR.
NT-35433

★I, JANGAM RAJITHA, W/o. Jangam Rajeswara Rao, Occ: Housewife, R/o. H.No. 1-5-957/3/403, Sri Sai Residency, Panigiri Colony Road, Maruthi Nagar, Chaitanyapuri, Hyderabad, T.S. My actual name is ALURU RAJATHA after Marriage I have Changed My Name as JANGAM RAJITHA.
NT-327848

★I, GOPA INDRANI RAJ, W/o. Late Paturi Narender Goud, Resident of H.No. 10-2-300/73, Vijay Nagar Colony, Hyderabad, Telangana State-500 057. After My Marriage, I have Changed My Name as PATURI INDRA.
NT-327734

★I, NAYAKWADI NEHA GOUD, W/o. Nayakwadi Gangadhar Goud (Late) as per Aadhar, R/o. H.No. 25/1/1, Near ZPHS School, Gandhi Nagar, Venkatram Reddy Nagar, Chintal, at present R/o. Flat No. 76/7, Ground Floor, Rajeev Gruhakalpa, Suraram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist., T.S. that My Name as per study Records is SABEENA, My Father Name is SK BABJI, Mother Name is SK BEENU. After Marriage, I have Changed My Name as NAYAKWADI NEHA GOUD. In future for any purpose My Name will be NAYAKWADI NEHA GOUD alias SABEENA.
NT-325806

★I, KAMALAKSHA KURUP, S/o. Krishna Pillai, R/o. #412, Brindavanam, Jaybheri Enclave, Kompally, Medchal-Malkajgiri, Telangana-500 100, have Changed My Name to KRISHNA PILLAI KAMALAKSHA KURUP for all purposes.
NT-11179

★I, MAYANK AGARWAL, S/o. Rajesh Agarwal, R/o. Plot No. 453, Jubilee Hills, Road No. 86, Hyderabad, have Changed My Name to MAYANNK AGARWAAL.
NT-10650

LOST

★I, VASA SHALI KISHORE Lost My Passport while travelling on bike 16/05/2024 from Lingampally to HUDA Colony. If found, please Call: 7801027439.
NT-10643

★I, GUNTHAPALLI NANDINI, W/o. Chakali Mallesham, R/o. H.No. 198, Chityal (V), Parigi (M), Vikarabad Dist., TS., that I have Lost Original Link Regd. Sale Deeds Doct Nos. 15297/2019, Dt: 23-10-2019 & 4061/2021, Dt: 30-04-2021. Both Regd. at SRO Shamshabad, Lost on Dated 01-06-2024 at Thondupally area. If any found, please Call: 9010953518.
NT-325806

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
9182777202 | 9182777125 | 9182777126 | 9182777806 | 9182777209 | 9182777805 | 9182777204 | 9182777205

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (''బంగారు రుణ సౌకర్యం'') తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే, రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **22 జూన్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేదీ	స్థూల బరువు	నికర బరువు
1	నిజాంపేట్ Hyd TG	XXXXXXXX6977	గోపినీడి సత్యప్రియా చౌదరి	181655.8	02-ఏప్రిల్-24	48.8	44
2	బాచుపల్లి TG	XXXXXXXX4167	వరికుప్పల ఉమ	406894.66	01-ఫిబ్రవరి-24	121.7	118.4
3	జూబ్లీహిల్స్, హైదరాబాద్	XXXXXXXX3108	బి.సునీయ	1535898	01-ఫిబ్రవరి-24	485.8	456.6
4	మెహిదీపట్నం, హైదరాబాద్	XXXXXXXX0363	ఎం.అమర్‌నాథ్	154004.96	20-అక్టోబర్-23	42.2	36.6
5	శంషాబాద్, హైదరాబాద్	XXXXXXXX9959	అనిల్ ముకుంద్ తమనె	171962.81	25-ఫిబ్రవరి-24	51.8	43.6
6	మల్కాజ్‌గిరి, హైదరాబాద్	XXXXXXXX1122	శ్రీరామ్ మూర్తి దేవగుప్తపు	91575	28-ఫిబ్రవరి-24	23.6	23.1
7	చందానగర్, హైదరాబాద్	XXXXXXXX8048	మాలతి గుర్దేటి	471848	28-ఫిబ్రవరి-24	125.1	119.5
8	చందానగర్, హైదరాబాద్	XXXXXXXX7471	మాదాల రాజ్యలక్ష్మి	189233	28-ఫిబ్రవరి-24	50.6	49.5
9	చేవెళ్ల	XXXXXXXX4502	అగిరాల నరేష్	106935.59	28-ఫిబ్రవరి-24	30	26.8
10	కుత్బుల్లాపూర్, హైదరాబాద్	XXXXXXXX9571	ఐనాల రూపావాణి	38627.56	04-మే-24	10.8	9.85
11	ఎల్‌బి నగర్, హైదరాబాద్	XXXXXXXX5515	ఎల్.నర్సిరెడ్డి	2058129	28-డిసెంబర్-23	676.3	592
12	మణికొండ TG	XXXXXXXX2184	ఆషిక్ ఇలాహి	241662	01-ఫిబ్రవరి-24	66.7	62.9
13	నల్లకుంట, హైదరాబాద్	XXXXXXXX5685	సంగం పూజ	108741	04-మే-24	30.1	28.9
14	మేడ్చల్ MDC TG	XXXXXXXX5794	మోతుకూరి మల్లేశ్వరరావు	186742	04-మే-24	51.1	44.7

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య (సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.